# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 23-06-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-06-23 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-06-24 | 2023-06-25 | 2023-06-26 | 2023-06-27 | 2023-06-28 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 8.0 | 2.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.6 | 33.8 | 32.0 | 33.8 | 33.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.0 | 24.7 | 23.2 | 23.8 | 24.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 78 | 81 | 90 | 82 | 75 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 66 | 70 | 82 | 74 | 63 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 8 | 6 | 9 | 8 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 280 | 280 | 280 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 5 | 4 | 4 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నారుమడులు మరియు పిలకదశలో వున్నవరిలో ఆకుముడుత నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా లీ నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున రైతులు లోతు దుక్కులు దున్నుకుని ఖరీఫ్ పంటలు విత్తుకోవడానికి నేలను సిద్ధం చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • బోర్లు, బావులు క్రింద వరి ప్రధాన పొలంలో నాట్లు చేపడుతున్న రైతులు ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి. • సిఫారసు చేసిన ఎరువులు మూడవ వంతు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మొత్తాన్ని చివర దమ్ములో వేయాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. |
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ (లేక) టేబుకోనజోల్ 3 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| ఫింగర్ మిల్లెట్ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున వర్షాధారంగా చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు జూన్ రెండో పక్షం నుంచి జులై మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. • విత్తే ముందు 10-12 గంటల సేపు గింజలు నానబెట్టి, ఆరబెట్టి పొలంలో పలుచగా వెదజల్లుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో పిండి నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు మలథియాన్ 2 మీ.లీ. /లీ. + శాండోవిట్ 1 మీ.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. |